విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 11 నవంబర్ 2024 పేజీలు :5 వేల : 2.00

## కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి




**మన వార్త** సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం తన సొంత జిల్లా మహబూబ్ నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్‌లోని కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు.అంతకుముందు హైదరాబాద్ నుండి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్?కు బయలుదేరారు. అమ్మాపూర్లోని కురుమూర్తి ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.వేద పండితులు పూర్ణకుంభంతో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు. పలువురు మంత్రులతో కలసి కురుమూర్తి స్వామని దర్శించుకున్నారు. అనంతరం అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి తీర్ధ ప్రసాదాలు అందించారు. దర్శనం అనంతరం ఆలయ సమీపంలో ఘాట్ రోడ్డు కారిడార్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ ఇతర నాయకులు పాల్గొన్నారు.

### అర్ధరాత్రి అంతా ప్రశాంతంగా ఉన్న వేళ

## భారీ శబ్ధంతో పేలుడు




**మన వార్త** జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. హైదరాబాద్? నడిబొడ్డున పేలుడు సంభవించడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు ఏంటన్న దానిపై ఆరా తీశారు. తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్?లో జరిగిన పేలుడుకి కిచెన్?లోని ఫ్రిజ్ కంప్రెషర్ పేలడమే కారణంగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనలో హెూటల్ సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఫ్రిజ్ కంప్రెషర్ మెయింటెన్స్?ను కిచెన్ సిబ్బంది పర్యవేక్షించకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు సీరియస్?గా దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల విచారణ అనంతరం తెలంగాణ స్పైసీ కిచెన్?లో జరిగిన బ్లాస్టింగ్?కు అసలు కారణం ఏంటన్నది వెల్లడి కానున్నది. ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదం జరిగిందా..? లేదా పేలుడికి మరేదైనా కారణం ఉందా..? అన్నది బయటపడనుంది. శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ పేలుడు ధాటికి తెలంగాణ స్పైసీ కిచెన్ ప్రహరీ గోడలు ధ్వంసం అయ్యాయి. హెూటల్ కింది భాగంగాలో ఉన్న దుర్గా భవానీ నగర్ బస్తీ?లోని ఇండ్లపై రాళ్లు ఎగిరిపడ్డాయి. దీంతో బస్తీలోని నాలుగు ఇండ్లు స్వల్పంగా ధ్వంసం అయ్యాయి. రాళ్లు ఎగిరి దాదాపు 100 మీటర్ల దూరంలో పడటంతో ఓ మహిళ, బాలికకు గాయాలు అయ్యాయి. పేలుడు ధాటికి బస్తీలోని పలుచోట్ల కరెంట్ స్తంభాలు నేలకూలాయి.అర్ధరాత్రి అంతా ప్రశాంతంగా ఉన్న వేళ భారీ శబ్ధంతో పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా ఉలిక్కపడ్డ బస్తీ జనం తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. ఏం జరిగిందో అర్థంకాక ఇండ్ల నుండి బయటకు పరుగులు తీశారు. గాయాలపాలైన వారిని స్థానికులు, పోలీసులు కలిసి వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ హాని జరగపోవడంతో అందరూ బస్తీ వాసులు, అధికారులు, రెస్టారెంట్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

### భర్త నిర్ణయంతో కుటుంబంలో విషాదకర ఘటన

## ఆర్థిక కష్టాల చిచ్చు




**మన వార్త** సిద్దిపేట జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో ఓ భర్త తన ఇద్దరు పిల్లలను చెరువులోకి తోసేసి.. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రింటింగ్ ప్రెస్ నిర్వహించే తేలు సత్యం ముదిరాజ్ (48) తేలు శిరీష (26) భార్యభర్తలు. ఈ దంపతులకు ఇద్దరు సంతానం.. అశ్వన్ నందన్(7), త్రివర్ణ (5) ఇద్దరు పిల్లలు. ఎంతో సంతోషంగా సాగిపోతున్న వీరి జీవితంలో ఆర్థిక కష్టాలు చిచ్చు పెట్టాయి. కొన్నినెలల కిందట భార్యాభర్తల మధ్య గొడవ జరగ్గా.. శిరీష భర్త, పిల్లలను వదిలేసి పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త సత్యం.. పలు మార్లు ఆమెను కాపురానికి రావాలని కోరినా.. కనికరించలేదు. దాంతో, మనోవేధనకు గురైన ఆయన ప్రాణాలు తీసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తాను ఒక్కడిని ఏదైనా చేసుకుంటే, పిల్లలు అనాధలవుతారని భావించిన ఆయన.. తన ఇద్దరు పిల్లలు అశ్వన్ నందన్, త్రివర్ణలతో కలిసి సిద్దిపేట శివారులోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారు.

## ముంచుకొస్తున్న అల్పపీడనం..



**మన వార్త** ఆంధ్రప్రదేశ్లోని దక్షిణ కోస్తా, రాయలసీమకు మరోమారు భారీ వర్ష ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో అల్పపీడనం ఏర్పడనుంది.ఆ తర్వాత ఇది పశ్చిమ దిశగా పయనించి తమిళనాడు, శ్రీలంక తీరంపైపు వెళ్తుందని వాతావరణశాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో నేటి నుంచి మూడు రోజులపాటు దక్షిణ కోస్తా, రాయలసీమలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. ఆ సమయంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, కాబట్టి మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీచేసింది.

## సిరిసిల్లలో విషాదం...

### అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్య



**మన వార్త** అప్పుల బాధతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల పట్టణం 37వ వార్డు వెంకంపేట మైసమ్మ గల్లిలోని నేత కుటుంబానికి చెందిన బైరి అమర్(45), ఆయన భార్య స్రవంతి(40) అప్పుల బాధతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.మృతులకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. అమ్మానాన్నల మృతదేహాల వద్ద వారు రోదిస్తున్నతీరు అందరినీ కంటతడి పెట్టిచ్చింది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## నూతన హైకోర్టు భవనం కట్టేది

కరీంనగర్ రాయితోనే : అలోక్ ఆరాదే





**మన వార్త** తెలంగాణ హైకోర్టు నూతన భవనం కట్టడానికి ఉపయోగించే రాయి కరీంనగర్ నుంచి తెస్తున్నట్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాదే అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణంలో నిర్మించబోయే కొత్త బిల్డింగ్ శంకుస్థాపనకు ఆదివారం హైకోర్టు చీఫ్ జస్టిస్, ఇతర హైకోర్టు న్యాయమూర్తులు హాజరైయ్యారు.శంకుస్థాపన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కోర్టు ప్రిన్సిపల్, సెషన్స్ కోర్టు జడ్జి ప్రతిమ, ఇతర న్యాయమూర్తులు,న్యాయవాదులు పాల్గొన్నారు. పోక్సో, ఫ్యామిలీ కోట్లు సహా మరో10 కోర్టుల కాంప్లెక్స్ తో పాటు, జ్యూడిషియల్ అధికారుల కోసం 20 నివాస సముదాయాల నిర్మాణ పనులను ప్రారంభించారు. హైదరాబాద్ నూతన హైకోర్టు భవనానికి ఉపయోగించబోయే స్టోన్ కరీంనగర్ జిల్లా నుంచి తీసుకెళ్లినట్లు చీఫ్ జస్టిస్ చెప్పారు. గొప్ప చరిత్ర గల జిల్లా కరీంనగర్ అని ఆయన అన్నారు. జిల్లా కోర్టులో పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించాలని న్యాయకోవిదులకు సూచించారు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే. ఇప్పుడున్న కరీంనగర్ కోర్టు భవనం1956లో ప్రారంభించబడింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య



**హన్మకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, నవంబర్10(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ మాజీ సర్పంచ్ మందపెల్లి ప్రసాద్ తండ్రి మందపెల్లి రాజ మల్లయ్య ప్రకాశం గత 4రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వారి వెంట ఆత్మకూరు ఎంపీపీ రజనీకర్, అర్షం అశోక్ , మాజీ సర్పంచ్ గఫూర్, గ్రామ పార్టీ అధ్యక్షులు అయితే లీగన్న, మాజీ ఎంపీటీసీ కోర్నల్, ఆర్ష శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు, జిల్లా నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య



**హన్మకొండ జిల్లా, వరకాల నవంబర్ 10బీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** పరకాల డిపిఆర్ ఫంక్షన్ హాల్లో పరకాల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ వారి తమ్ముడు పాలకుర్తి కిషోర్-స్రవంతి గార్ల పుత్రిక పుష్పవస్త్రాలంకరణ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య వారి వెంట పరకాల కౌన్సిలర్ మడికొండ సంపత్ , మడికొండ శ్రీనివాస్, దుబాసి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ బొచ్చు చందర్, ఆముదాలపల్లి మల్లేష్ , మాజీ ఎంపీపీ రామ్మూర్తి,మాజీ ఎంపీటీసీ కోర్నిల్, చంద్రా రెడ్డి తదితరులు ఆశీర్వదించారు

## రజకులకు ఇస్తామన్న పది లక్షల రుణం హామీని నెరవేర్చా



**-బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్**

**శంకరపట్నం:నవంబర్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో రజకులకు ఇస్తామన్న రూ.10 లక్షల రుణం హామీ నెరవేర్చాలని జక్కని సంజయ్ కుమార్ అన్నారు.రజక సంఘం మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జి నాంపెల్లి శంకరయ్య రజక తో కలిసి బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ మొలంగూర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలంతా కూడా కులగణలో స్వచ్ఛందంగా పాల్గొనాలని అన్నారు. 77 ఏళ్ల బీసీల కళ అనేక పోరాటాలు,ఆమరణ దీక్షలు,ధర్నాలు చేస్తే ఈ యొక్క కార్యక్రమం జరుగుతుందన్నారు. మన గణన ఎంతో తేలితే మనకు ఎంత కావాలన్నది సాధించుకోవచ్చని పేర్కొన్నారు. బీసీ కులాలలో ఉన్న చాలా కులాలు నేటికీ కూడా అభివృద్ధికి నోచుకోవడం లేదని,దోచుకో బడుతున్నాయన్నారు. రజక కులం ఇవాల్టికి కూడా ఆటుపోట్లు ఎదుర్కొంటున్న కులంగా ఉన్నదని కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీ ఏదైతే ఉన్నదో ప్రతి ధోపిఘాట్ ప్రక్షాళన కోసం ప్రతి ఒక్కరికి దోపిఘాట్ ల ఆధునీకరణ కోసం పది లక్షల రుణం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్, రజకులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. ఇవాళ దేశంలో ఉన్నటువంటి 19 రాష్ట్రాల్లో ఎస్సీలుగా ప్రకటించబడుతున్న రజకులు తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో బీసీఏ జాబితాలో కొనసాగుతున్నారన్నారు. ఈ విషయాన్ని కూడా పరిశీలన చేయాలని చెప్పి మేము అనేక పోరాటాలు చేస్తున్నామన్నారు.బీసీలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామ అభివృద్ధికి పాటు పడింది సిపిఎం




**-సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 10 (మనవార్త ప్రతినిధి)**

గొల్లగూడెం గ్రామ అభివృద్ధికి పాటుపడింది సిపిఎం పార్టీ అని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య అన్నారు ఆదివారం గొల్లగూడెం గ్రామ శాఖ సమావేశం వీర్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు మొదట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు అనంతరం ఏర్పాటు చేసిన శాఖ సమావేశంలో మాట్లాడుతూ గ్రామానికి మౌలిక సదుపాయాలు రోడ్లు తాగునీరు విద్యుత్ ఏర్పాటు చేశామని అన్నారు అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజల కోసం ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పోరాడుతుందని ఆయన అన్నారు ఇంకా అనేక సమస్యలు గ్రామంలో కొట్టుమిట్టాడుతున్నాయని రాబోయే కాలంలో తప్పకుండా వాటిని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కమిటీ సభ్యులు గడవల భాస్కర్ వీర్ల సత్యం కాట్రాల తిరుపతిరావు వీర్ల జయమ్మ ఎల్లబోయిన వెంకటేశ్వర్లు కాట్రేవుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులగనన సర్వేపై మాకు పలు అనుమానాలువ్యక్తమవుతున్నాయి

## అశ్వరావుపేట నియోజకవర్గం ఆదివాసీ నాయకులు తంబల్ల రవి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 10( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతంలో ఇతర కులస్తులు దొంగ ఎస్టీ సర్టిఫికెట్లు పొందిన వారు చాలామంది ఉన్నారని ఖరీదైనకార్లు,బంగ్లాలు,వందల ఎకరాలు ఉన్నవారు కూడా తక్కువ ఆదాయం ఉందని మరియు తక్కువ భూములు ఉన్నవి అని చూపిస్తున్నారని సమాచారం.ఏజెన్సీ ప్రాంతంలో సర్వే వివరాలు పంచాయతీ ఆఫీసులో ఓపెన్ గా బహిర్గతం చేయాలనీ డిమాండ్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నటువంటి కులగణన సర్వే ఏజెన్సీ ప్రాంతంలో కొంతమంది ఇతర కులస్తులు దొంగ ఎస్టీ సర్టిఫికెట్లుతొ లబ్ధి పొందుతున్నరు,వారిని వెలికి తీయాలి,వందల ఎకరాలు,ఖరీదైన కార్లు,బంగ్లాలు ఉన్నవారు కూడా తక్కువ ఆదాయం ఉందని మరియు భూములు తక్కువగా ఉన్నవని చూపిస్తున్నారని సమాచారం...? కావున మేం కోరుతున్నది ఒకటే ప్రతి పంచాయతీ ఆఫీస్ లో సర్వే చేసిన పూర్తి వివరాలు ఓపెన్ గా ప్రజలకు అందుబాటులో ఉంచాలని అప్పుడు దొంగ ఎవరో దొర ఎవరో తెలుస్తుందని అశ్వరావుపేట ఆదివాసి నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు.

## కురుమూర్తి దేవస్థానం మరియు మన్యం కొండ ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు సియం



**మహబూబ్ నగర్. నవంబర్ 10. (మన వార్త ప్రతినిధి) :** కురుమూర్తి స్వామి జాతర సందర్భంగా ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ, రొడ్ల భవనాలు శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కురుమూర్తి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, ఒకవేళ సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే చరిత్ర క్షమించదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విద్య వైద్యం మరియు ఉపాధి ఈ మూడు అంశాలపై పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గతంలో వలసలు జిల్లా గా పేరు తెచ్చుకున్న పాలమూరు కు వలస గా వచ్చిన కేసిఆర్ ను మహబూబ్ నగర్ నుంచి ఎంపిగా పంపితే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా రెండు పర్యాయాలు, పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి కూడా మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించలేదని, కేవలం ఆయన తన ప్రాంత అభివృద్ధికి మాత్రమే నిధులు మళ్ళించారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలి ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సైతం పాలమూరు జిల్లా వివక్ష కు గురైందని ఆ వివక్ష నుంచి బయటపడేందుకు అరవై యేండ్ల తరువాత అవకాశం దొరికింది అని ఆయన చెప్పారు. పాలమూరు ను అభివృద్ధి లో పరుగులు పెట్టించేందుకు, పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ మరియు లా కళాశాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చామని, ఇక్కడ ఉన్న యువతకు నైపుణ్య శిక్షణలు అందించి, వారికి చక్కని భవిష్యత్తు అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. పాలమూరు జిల్లా లోని మన్యం కొండ కురుమూర్తి స్వామి దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గారికి ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామానికి, ప్రతి తాండాకు బిటి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి జిల్లా కలెక్టర్ లు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. అంతకు ముందు , కురుమూర్తి స్వామి దేవాలయం వద్ద 110 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఘాట్ రోడ్డు నిర్మాణపు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి మరియు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ గా అడ్వకేట్ శర్మ నియామకం



**నవంబర్ 10 మన వార్త ప్రతినిధి.** కల్వకుర్తి పట్టణంలో అడ్వకేట్ శర్మ ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న విగ్రహం నిర్మాణ కమిటీ కన్వీనర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతదేశంలో ప్రజల పాటగా, ప్రజల పక్షం నిలబడి తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం పాటలు పాడిన వ్యక్తి ఉద్యమాల పోరాట పాట మన నుండి దూరమైన వారి పాట మాత్రం ప్రజల గుండెలో నిలబడి పోయింది వారి ఆశాయాలు ఆలోచనలు ప్రజల వద్దకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది.మన కల్వకుర్తి ప్రాంతంలో గద్దర్ పాటతో చైతన్యవంతమైన వాళ్ళం మన కల్వకుర్తి పట్టణంలో గద్దర్ విగ్రహ నిర్మాణ%శీ% చేసుకోవడం కోసం ఇవాళ లక్ష్మణ శర్మ ఇంటి వద్ద కమిటీ సభ్యులు సామాలోచనతో విగ్రహ నిర్మాణం ఏర్పాటు చేసుకుందామని కమిటీ తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ సదానంద గౌడు , జంగయ్య. కళాకారుడు బొజ్జన్న. జక్క.గోపాల్ , బిక్షపతి, నర్సింహులు. సంజీవ్,శేఖర్. జగన్. శ్రీకాంత్ ,మిడ్జిల్ శంకర్. రజిత. బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అద్యక్షులు గోపాల్ బ్లాక్ కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు శేఖర్ తదితర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## మట్టికి ప్రాణం పోసే గొప్పవారు శాలివాహనులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,నవంబర్,10,(మన వార్త)** 128 చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలో నిర్వహించిన కుమ్మర (శాలివాహన) కార్తీక వనభోజన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మట్టికి ప్రాణం పోస్తూ కుండలను తయారు చేయడమే కాదు, కధన రంగంలో తమ పరాక్రమాన్ని చాటిన వంశం శాలివాహన వంశం అని అన్నారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, కుమ్మర (శాలివాహన) సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, ఉపాధ్యక్షులు ఆర్. వీరేశం, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు రాజవరపు శివన్నారాయణ, అధ్యక్షులు బాపనపల్లి నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజవరపు శివప్రసాద్, కాశయ్య, కోశాధికారి పి. రాజు (శిల్పి), సంయుక్త కార్యదర్శి కె. రాధాకృష్ణ, శాలివాహన కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు చేసి విజయోత్సవాలు జరుపుకోండి



**-కోతలు లేకుండా చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు చేయాలి..**

**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్..**

**శంకరపట్నం:నవంబర్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసి విజయోత్సవాలు జరుపుకోవాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు దాన్యం కొనుగోళ్లపై రైతులను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్న బోనస్ రూ.500 లు చెల్లించాలని డిమాండ్ చేశారు.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ వానా కాలంలో సేకరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం7572 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని 6017 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇంకా 1724 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదని ఆరోపించారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇప్పటివరకు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కూడా కొనలేదని పేర్కొన్నారు.అందుకే రైతులు ఇప్పటివరకు20 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు బ్రోకర్లకు అడ్డికి పావుసేరు అమ్ముకున్నారని విమర్శించారు.రైతుల పరిస్థితి పెనము మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి కేంద్రమే చెల్లిస్తుందని జాప్యం జరిగితే మిత్తితో సహా చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రైతులకు 50 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని సన్నవడ్లు కొనుగోలు చేస్తే 2500 కోట్ల బోనస్ వచ్చే అవకాశం ఉందని జాప్యం మూలంగా బోనస్ 500 కోట్లు కూడా దాటలేని పరిస్థితి ఉందని విమర్శించారు.ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మీద వడ్లన్నీ కొనాల్సిందేనని,బోనస్ చెల్లించాల్సిందేనని,తాలు తరుగు లేకుండా కొనాల్సిందే నని,అట్లాగే ప్రభుత్వం సాకులు చెప్పకుండా కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలంటే హామీలన్నీ అమలు చేయాలని చేశాకే ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు.రాష్ట్రంలో వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆలయాలు ధ్వంసం చేసేందుకు ప్రత్యేక దళాలు ఏమైనా వచ్చాయా?అని అనుమానాలు కలుగుతున్నాయి?అన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం చూసి చూడనట్లు పోతుంది కాబట్టి ఏం పట్టించుకోలేదని దాడులకు తిరగబడుతున్నారని పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్,నాయకులు శివారెడ్డి, చల్లా ఐలయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్,నవంబర్,10,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరిజగద్గిరిగుట్టలోని షిరిడి హిల్స్లో నల్ల పోచమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో మహేందర్,సాయి, రవి చారి, కుమార్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని కి నాగవంశీయుల విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 10 (మన వార్తా ప్రతినిధి)**
సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూమ్ భవన్ లో తెలంగాణ నాగవంశీయుల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు భూగత సాంబశివ ఉపాధ్యాక్షులు గరిక లక్ష్మణ్ మరియు వారి కమిటీ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా వారు నాలుగు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో నివసిస్తున్న మా నాగవంశీయులు తెలంగాణ ఏర్పాటుకు ముందు వరకు జీవో 1793 ఎస్ఐ ఎం ఎస్ నెంబర్ 21 ప్రకారం వర్గీకరించారు అయితే 2014లో 25 ఇతర బీసీ సంఘాలతో తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 3 ని జారీ చేసింది ఈ నిర్ణయం వల్ల మేము బీసీలుగా గుర్తింపును కోల్పోవడమే కాకుండా మా పిల్లల చదువుల కోసం కుల ధ్రువీకరణ పత్రాలు స్కాలర్షిప్లు మరి ఏ ఇతర ప్రయోజనాల పొందలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి పాత పద్ధతిలోనే మమ్ములను బీసీ జాబితాలో చేర్చి మా పిల్లల భవిష్యత్తును కాపాడగలరని అదేవిధంగా మాకు ఎటువంటి రిజర్వేషన్లు వాటిలో హక్కుల అవసరం లేదు గాని మమ్మల్ని బీసీలు గా గుర్తించి మా పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు విన్నవించుకున్నారు శాసనసభ్యులకు స్పందిస్తూ కచ్చితంగా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని గడిచిన అసెంబ్లీలో కూడా బీసీల నుండి తొలగించిన 26 ఉప కులాల గురించి అసెంబ్లీలో కూడా ప్రస్తావన చేశానని మరల ఒకసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను పరిష్కరించే దిశగా చొరవ చూపిస్తానని ఆయన పేర్కొన్నారు.

# సర్వే ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీఓ




**హసన్ పర్తి నవంబర్10(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను హసన్ పర్తి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మండలంలోని సిద్దాపూర్, అర్వపల్లి గ్రామాలలో ఆదివారం పరిశీలించారు. ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్ కు ఇంటి సభ్యులు పూర్తి వివరాలు అందించి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 150 కుటుంబాలు ఒక్క బ్లాక్ గా వర్గీకరణ చేసి, ప్రతి 10మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ఉంటారని తెలిపారు. ప్రతి రోజు 10 కుటుంబాలు సర్వే చేసి సమాచారం సేకరించాలని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని కంప్యూటరీకరణ చేసి ఈనెల 30వ తేదీ వరకు సర్వే పూర్తి చేయవలెనని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,సూపర్వైజర్ ఫాజిల్, ఎన్యూమరేటర్ గుర్రం శ్రీనివాస్,సిద్దాపురం, అర్వపల్లి పంచాయతి కార్యదర్శులు మేడ యాదగిరి,ఆఫ్షాన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లలోడు ట్రాక్టర్ బోల్తా...




**-తప్పిన ప్రమాదం**

**శంకరపట్నం:నవంబర్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
వడ్ల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ బోల్తాపడగా డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన ఓ రైతుకు చెందిన 150 బస్తాల వరి ధాన్యం ఐకెపి సెంటర్లో తూకం వేసుకొని చాడ సతీష్ రెడ్డి తన ట్రాక్టర్ లో శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహ మిల్లుకు తరలిస్తున్నాడు. మొలంగూర్ బస్టాండ్ సమీపంలోకి రాగానే ట్రాక్టర్ కు పిల్లి అడ్డువచ్చిందని డ్రైవర్ సడెన్ గా బ్రేక్ వేయడంతో ట్రాక్టర్ బోల్తా పడింది ఈ ఘటనలో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు.

# ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఫైనాన్స్ చైర్మన్



**హసన్ పర్తి నవంబర్10(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం చింతగట్టు రింగ్ రోడ్డు ప్రక్కన తిరునారాయణాపురం స్వప్న కృపాసాగర్ దంపతులచే నిర్మించిన వినాయక మినీ ఫంక్షన్ హాల్ ను ఆదివారం రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రారంభించారు. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు రాజయ్య తో పాటు స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత ను శాలువతో ఘనంగా సన్మానించారు, అనంతరం సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగం రాలేదని నిరుత్సాహం చెందకుండా తమకు అందుబాటులో స్వయం ఉపాధి చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారు విహాది, సామాజికపరమైన సమావేశాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని,గాలి, వెల్తురు, అన్ని సౌకర్యంతో నిర్మించిన వినాయక మినీ ఫంక్షన్ హాసల్ ను ప్రజలు సద్వియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వనభోజనాలు మనలో సామాజిక స్పృహ, ఐక్యతను పెంపొందిస్తాయి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,నవంబర్,10,(మన వార్త)**
125 – గాజుల రామారం డివిజన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంయుక్త ప్రథమ ఆర్యవైశ్య కార్తీకమాస సమారాధన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వనభోజనాలు మనలో సామాజిక స్పృహ, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, కార్యక్రమ నిర్వాహకులు పగిడి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్ గుప్త, ప్రెసిడెంట్ ఉప్పల్ రమేష్ గుప్త, ఇంద్రసేనా గుప్త, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు వాస శ్రీనివాస్, సోమిశెట్టి ప్రవీణ్ కుమార్ గుప్తా, ఆకుల ప్రసాద్, ఆకుల ప్రభాకర్ గుప్త, మదిరాల శేఖర్, దేవరశెట్టి జగదీష్, బీరెల్లి వేణుగోపాల్, బివిఎస్ఎన్ మూర్తి, బచ్చు వంశి, చేవూరి సంతోష్, విజయ్ భాస్కర్, బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా, గట్టు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజా సేవలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్,నవంబర్,10,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు పలు సంక్షేమ సంఘాల నాయకులు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు ఆయనకు విన్నవించారు. వినతులు స్వీకరించిన ఆయన వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, నియోజకవర్గంలోని సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి పై రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గౌరవ ఇంఛార్జ్ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ద్వారా ప్రత్యేక నిధులు మంజూరు చేసి కాలనీలు బస్తీలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని అన్నారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు మాజీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పలు సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన కార్తీక మాస వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం పలు వివాహ వేడుకల లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని వివిధ కార్యక్రమాలకు కూన శ్రీశైలం గౌడ్ హాజరైనారు.

## అంతరాలు లేని సమాజం కోసంఉద్యమిద్దాంఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 10 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, వ్యవస్థలో అంతరాలు లేని సమాజం కోసం యువత ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ యువతకు పిలుపునిచ్చారు ఆదివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో రెడ్డిబోయిన వెంకన్న అధ్యక్షతనలో జరిగిన ఏఐవైఎఫ్ మండల విస్తృస్తాయి సమావేశంలో వారు మాట్లాడుతూ, భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు ప్రధానంగా దేశంలో నిరుద్యోగ వ్యవస్థ అధికమైందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు,, 140 కోట్ల జనాభా ఉన్న మన భారతదేశంలో సగానికి పైగా యువతే ఉందని, కానీ వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు కల్పించడంలో అలసత్యం వహిస్తున్నారు, యువతలో చీలికలు తెచ్చి పబ్బం గడపాలనే మోడీ విధానాలను యువత తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి,ఏఐవైఎఫ్ అశ్వాపురం మండలం నాయకులు,రెడ్డిబోయిన వెంకన్న, పర్షిక రాజా,లంకెల శ్రావణ్, శ్రీకాంత్, లక్ష్మణ్, అన్వేష్, వినయ్, రాహుల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం




**వేములవాడ నవంబర్ 10.( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా కార్యాలయం ను ఆదివారం రోజున జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం తో కలిసి సిరిసిల్ల సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ప్రారంభించారు. వేములవాడ లోని మెయిన్ రోడ్ లో కేదారేశ్వర టెంపుల్ దగ్గర ఉన్న జిల్లా మహాసభ కార్యాలయం ను ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి ఆఫీస్ ను ప్రారంభించారు. కార్యక్రమం లో భాగంగా జిల్లా అధ్యక్షులు బుస్సా దశరథం మాట్లాడుతూ ఈ నెల 24 వ తేది ఆదివారం రోజు న ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు, అలాగే జిల్లా ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గా కొత్తపెల్లి శ్రీనివాస్ ను, జిల్లా కోశాధికారి గా చీకోటి నాగరాజు ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యులు డాక్టర్ కోటగిరి మనోహర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చీకోటి శ్రీహరి, మాజీ మండల అధ్యక్షులు చీకోటి నరహరి, పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధం శెట్టి వేణు, శ్రీ రాజరాజేశ్వర నిత్యన్న సత్రం రినోవేషన్ కమిటీ చైర్మన్ నగుబోతు రవీందర్, కోశాధికారి కటుకం కిషన్, జిల్లా రైస్ మిల్లర్ ల సంఘం అధ్యక్షులు పబ్బ నాగరాజు, సిరిసిల్ల పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు కటుకం సత్తయ్య తో పాటు వేములవాడ, సిరిసిల్ల, బోయినపల్లి, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఇల్లంతకుంట మండలాల నుండి పుర ప్రముఖులు, వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో కంటైనర్ దగ్ధం..



**జహీరాబాద్, నవంబర్ 10 (మన వార్త)**: కార్లను తరలిస్తున్న భారీ కంటైనర్ లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి దగ్ధమైంది. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి రంజోల్ శివారు జాతీయ రహదారి 65 పై ఈ ఘటన జరిగినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. ముంబై మహానగరం నుండి హైదరాబాద్ పట్టణానికి టాటా గ్రూప్ కంపెనీకి చెందిన సుమారు రెండు కోట్ల విలువ గల 8 కార్లు, కంటైనర్ లారీతో సహా దగ్ధమైనట్లు తెలిసింది. ప్రమాదంలో వాహన చోదకునికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం అందింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం



**హుజూరాబాద్, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో మాజీ చెల్పూరు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేరెళ్ల మహేందర్ గౌడ్ కుమార్తె వివాహానికి రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సిద్ధిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ ను కలిసిన విక్టరీ బాబు..



**-నియోజకవర్గం భాద్యతల కొరకు వినతి**

**హసన్ పర్తి నవంబర్10(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంగాల విక్టరీ బాబు మాజీ సీఎం కేసీఆర్ ను గజ్వేల్ నియోజకవర్గంలోని కేసిఆర్ ఫామ్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిశారు.వర్ధన్నపేట (ఎస్సీ రిజర్వ్) నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భాద్యతలు తనకు అప్పగించుమని కేసీఆర్ ను విక్టరీ బాబు కోరారు.హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన విక్టరీ బాబు వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు (పూర్వపు రైతు బంధు సమితి జిల్లా సభ్యులు). ఈ సందర్భంగా సంగాల విక్టరీ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం వర్ధన్నపేట ఇన్చార్జి పదవిలో ఎవరూ లేనందున ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన వర్ధన్నపేట ఇన్చార్జి పదవిని తనకు కేటాయించాలని కేసిఆర్ కు వినతి పత్రం అందజేశారు. తను ఉద్యమం నుండి క్రియాశీలకంగా రాజకీయాలలో ఉన్నానని, తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన వాడిగా గుర్తింపు ఉందని తెలిపాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పనులు ప్రతి ఒక్క ప్రజలకు చెరవేరేందుకు తన వంతుగా చాలా కృషి చేశానని తెలిపారు. సాధారణ, ఉప ఎన్నికల్లో లో ఇన్చార్జి గా వ్యవహరించిన ప్రతీ చోటా విజయానికి తోడ్పడుతూ, తన మార్క్ చూపించినట్టుగా తెలిపారు. ఈ విషయాలు విన్న కేసిఆర్ సానుకూలంగా స్పందించి తొందర్లో నిర్ణయం తీసుకుంటానని సానుకూలంగా స్పందించారని విక్టరీ బాబు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి నా మాల మహానాడు నాయకులు



**గంభీరావుపేట నవంబర్ 10 మన వార్త ప్రతినిధి**

కేంద్రంలో సీనియర్ దళిత నాయకులు మాజీ వార్డు మెంబర్ జేల్ల బూదయ్య జేల్ల రాజనర్స్ జేల్ల శ్రీనివాస్ తల్లి జేల్ల రాజవ్వ ఇటీవల మరణించడం జరిగింది వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాల మహానాడు నాయకులు జాతీయ కార్యదర్శి రాగుల రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా మాలల ఐక్యవేదిక కన్వీనర్ తుంగశివరాజు కో కన్వీనర్ జక్కుల యాదగిరి జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ దోసల రాజు ఉద్యోగ సంఘం నాయకులు దోసల శ్రీనివాస్ దోసల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లు బంధు..




**జమ్మికుంట, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి):** భారతీయ పత్తి సంస్థ (సీసీఐ ) వారు 1,2,3 పేరుతో మిల్లులను మరియు కఠిన నిబంధనల పేరుతో రైతులను, పత్తి ఖరీదులో ఇబ్బందులకు గురి చేస్తున్నందున తెలంగాణ రాష్ట్ర కాటన్ అసో సియేషన్ అధ్యక్షుల ఆదేశాల ప్రకారం జమ్మికుంట కాటన్ వ్యాపారస్థుల కోరిక మేరకు ఉన్నత అధికారుల అనుమతి తో ఈనెల 11 సోమవారం నుండి సీసీఐ మరియు పత్తి మార్కెట్ యార్డ్ లో ప్రైవేట్ జిన్నింగ్ మిల్లు ల వద్ద పత్తి కొనుగోళ్లను (బంధు చేస్తూ ) నిలిపి వేయుటకు నిర్ణయించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రైతులు, పత్తి ఖరీదు వ్యాపారస్తులకు,అర్తి వ్యాపారస్థులకు,గుమస్తాలకు, హమాలీ, దాడువై కార్మికులు, మార్కెట్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి..




**-జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్...**

**హానుమకొండ, నవంబర్10( మన వార్త )**

సమాజంలో సోషల్ మీడియా ద్వారా ఫేక్ న్యూస్ ఎక్కువగా వస్తున్నదని, రిపోర్టర్లు ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండి వాస్తవాలను నిర్ధారించుకొని నిజమైన వార్తలను పాఠకులకు అందించాలని జర్నలిజం విభాగధిపతి డాక్టర్ సంగాని మల్లేశ్వర్ సూచించారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని సిడిఓఈలో గల జర్నలిజం విభాగంలో ఫ్యాక్ట్ చెకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్ (తప్పుడు వార్తల పై వాస్తవ తనిఖీ) అనే అంశంపై సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రభుత్వాలే మారుతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ గోపగాని సప్తగిరి జర్నలిజం విద్యార్థులకు వాస్తవమైన వార్తను ఎలా గుర్తించాలో అవగాహన కల్పించారు. వెబ్ ప్రపంచాన్ని తప్పుడు సమాచారం ముంచెత్తి వేస్తోందని.. సమాజానికి ఇదో సవాల్ గా మారిందని గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫ్యాక్ట్ చెక్ ట్రైనర్ సప్తగిరి గోపగాని తెలిపారు. తప్పుడు వార్తలను నివారించడానికి గూగుల్ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. ఫ్యాక్ట్ చెకింగ్ కి సంబంధించిన టూల్స్ వినియోగించుకోవడం ద్వారా సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ న్యూస్ ని అరికట్టవచ్చని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులకు ఫ్యాక్ట్ చెకింగ్ పై సప్తగిరి అవగాహన కల్పించారు. ఫేక్ న్యూస్ కనిపెట్టడానికి.. వాటి మూలాలు కనుక్కోవడానికి అవసరమైన పలు టూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కంజర్ల నరసింహా రాములు, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ శంకర్, డాక్టర్ చిరంజీవి, జర్నలిజం మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి..



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని మచ్చ బొల్లారం కు చెందిన పి పోచయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేలు రూపాయలకు వర్తించే ఎల్ ఓ సి లెటర్ ను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు
.

## వేములవాడ ఆర్యవైశ్య సంఘంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**-సుమారు 500 పై చిలుకు మంది పేషెంట్లకు ఉచిత వైద్య సేవలు అందించి మందుల పంపిణీ చేసిన డాక్టర్లుయశోద ఆసుపత్రి సికింద్రాబాద్, వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు....**

**వేములవాడ నవంబర్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘంలో ఆదివారం యశోద ఆసుపత్రి సికింద్రాబాద్, వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వేములవాడ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 500 మంది పైచిలుకు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు పేషెంట్లకు గుండె, ఊపిరితిత్తులు, క్యాన్సర్ వ్యాధులు, మెదడు నరాలు, ఎముకలు, జీర్ణాశయ వ్యాధులు, మరియు సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించామని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులతో పాటు వేములవాడ మాతృశ్రీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ మీడియాతో తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులు మరియు పట్టణ పరిసర ప్రాంత ప్రజలతో పాటు వివిధ గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వేములవాడ పట్టణంలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మాతృశ్రీ హాస్పిటల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని కరీంనగర్, హైదరాబాద్ లాంటిదూర ప్రాంతాలకు వెళ్లకుండా అన్ని రోగాలకు సంబంధించి ప్రత్యేకమైనటువంటి డాక్టర్లచే వైద్య సేవలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మరికొద్ది రోజుల్లోనే హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇలాంటి గొప్ప అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్ , బిజెపి నాయకులు అల్లాడి రమేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బుసదశరథం,మరియు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్ధంశెట్టి వేణు, , కట్కం జనార్ధన్, యశోద ఆస్పత్రి సికింద్రాబాద్ వైద్యులు, మాతృశ్రీ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయాలి..



**జమ్మికుంట,నవంబర్10( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాదులో జరిగిన ఘటనపై దళితులు దళిత నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దళిత బంధు బాధితుల నుండి దరఖాస్తులు సేకరించి కలెక్టర్ అందించాలని చేపట్టిన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, దరఖాస్తులు స్వీకరించడానికి వెళ్తున్న క్రమంలో పోలీసులు అడ్డుకొనగా ఆసమయంలో ఎమ్మెల్యే అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడుతూ దళితులు, దళిత సంఘ నాయకులు జమ్మికుంటలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దళితుల అభ్యున్నతి కో,సం దళితులు ఆర్థికంగా ఎదగాలని దళిత బంధు పథకాన్ని హుజూరాబాద్ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారని తెలిపారు. మొదటి విడత దళిత బందు నిధులు విడుదల చేసి దళితులు వారు ఎంచుకున్న వ్యాపార రంగాలను ప్రారంభించారు. అనంతరం రెండో విడత నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా ఆపివేసిందని ఆరోపించారు. ఈ క్రమంలో రెండో విడత దళిత బంధు నిధులను విడుదల చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలను స్థానిక ఇన్చార్జి ప్రణవ్ ను కలసి పలుమార్లు విజ్ఞప్తి చేసుకున్నమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడుస్తున్న దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయకుండా దళితులను విస్మరిస్తుందని మండిపడ్డారు. రెండో విడత నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు దళితుల నుండి దరఖాస్తుల సేకరణ కార్యక్రమాని వెళ్తున్న తరుణంలో పోలీసులు అడ్డుకొని దాడి చేశారని ఆరోపించారు. దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే మంజూరు చేయకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకుల, ఇంచార్జి ప్రణవ్ బాబు ఇంటి ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులను రోడ్ల పైన తెలియకుండా అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంద రాజేష్, రామంచ రాకేష్, కోడేపాక రక్షిత్, బండారి ప్రశాంత్, దాసరపు నాగరాజు, కొర్రి సతీష్, గాజుల కుమార్, అంబాల శంతన్, జీడి అరుణ, ఆంబాల హరీష్ తదితర భాదితులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..



**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**శాయంపేట (మన వార్త నవంబర్ 10)**

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఆదివారం శాయంపేట మండల పరిధిలోని నేరేడుపల్లి, హుస్సేన్ పల్లి, శాయంపేట, మాందారిపేట, పెద్దకోడెపాక గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు.అంతేకాకుండా క్వింటా సన్న ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమలో ఎమ్మార్వో సత్యనారాయణ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అధికార ప్రతినిధి చింద రవి ఎఎంసి వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్ డైరెక్టర్ వెంకట్ రాజిరెడ్డి,నాయకులు బాసని చంద్రప్రకాష్, అబ్బు ప్రకాష్ రెడ్డి, చిట్టిరెడ్డి జంగారెడ్డి, నరేష్ రెడ్డి ఆయా గ్రామాల రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు..




**జగిత్యాల ,నవంబర్ 10(మన వార్త ప్రతినిధి సాకేత)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా అధికార యంత్రాంగం నిమగ్నమై ఉన్న సందర్భం ఎదురయింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే దృష్ట్యా అధికారులందరూ వారి యొక్క విధులను నిర్వహించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి ని అధికారుల బాధ్యతను దృష్టిలో పెట్టుకొని నేడు రద్దు చేస్తున్నట్టు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఎల్కతుర్తి మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన



**ఎల్కతుర్తి, నవంబర్10( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ )**

ఎల్కతుర్తి మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన చేశారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం నుంచి వచ్చిన నాయకులు, అలాగే గ్రామ నాయకులు పలువురు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

# 73 వారలుగా మహనీయులకు జ్ఞాన మాలలు...




**–గద్దర్ అభిమానుల సంఘం..**

**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త ప్రతినిధి అంతోని** : ఆల్వాల్ అంబేద్కర్ నగర్ కాలనీలో అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ,గద్దర్ అభిమానుల సంఘం, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, జజ్జనక కళా మండలి, గద్దర్ కళా మండలిల ఆధ్వర్యంలో గత 73 వారలుగా మహనీయులకు జ్ఞాన మాలలు వేసి వారి ఆలోచన విధానం, బడుగు బలహీన వర్గాల ప్రజ లను చైతన్యం చేస్తూ వారి తో మాట్లాడించడం,నాయకులకు తెలిసిన విషయాలు వినడం ఆ విదంగా యువకులను కూడకట్ట డం జరుగుతుంది, ఈ కార్యక్రమం లో సి.యల్.యాదగిరి, జి.రాజ య్య, రైల్వే బాలరాజ్, సి.యల్. క్రిష్ణ,బి. రామకృష్ణ, మూర్తి, దాస్, కే.పి.చందర్, కే.శ్రీనివాస్. బోరింగ్ సురేష్,రమేష్,ఐలయ్య,నరసింహ ఎల్లమయ్య, ఆంజనేయులు తది తరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఎక్స్ సర్వీస్ మెన్ జనరల్ బాడీ మీటింగ్ లో ఈటెల రాజేందర్




**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త ప్రతినిధి అంతోని** : వాయుపురి లో "ఆల్ ఇండియా ఎక్స్ సర్వీస్ మెన్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్" జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్. ఇద్దరే ఇద్దరు త్యాగమూర్తులు ఈ దేశంలో. ఒకరు తుపాకీ ట్రిగర్ మీద వెలు పెట్టి ప్రతిక్షణం భారతమాతను కాపాడే సైనికులు. రక్తాన్ని చమటగా మార్చి దేశ ప్రజల బుక్కెడు బువ్వ పెట్టేవాడు. జై జవాన్ జై కిసాన్ ఈ నినాదం త్యాగాలతో కూడిన నినాదం.మోడీ వచ్చిన తర్వాత సైన్యానికి అనేక రకాల సౌకర్యాలు వచ్చాయి, అనేక రకాల హక్కులు కల్పించింది మోడీ.20 ఏళ్ల ఆర్మీలో సేవలు అందించి తర్వాత మళ్ళీ ఇతర జాబులు కల్పించాలని ఏ డిమాండ్ అయితే కోరారో నా వంతుగా చెప్పే ప్రయత్నం చేస్తాను అన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ

# యువ నాయకుడు మెకానిక్ బాబా



**నవంబర్ 10 (మన వార్త ప్రతినిధి)** కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి లండన్ విదేశీ పర్యటన విజయవంతంగా ముగిసింది, ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్ కు చేరుకోగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కె.ఎన్.ఆర్ సేవాదళం సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ నెల 4వ.తేదీన ఆయన విదేశీ పర్యటన ప్రారంభమైంది 6 రోజుల పాటు లండన్ లో పర్యటించారు.ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు ఎయిర్ పోర్ట్ కి వెళ్ళి ఎమ్మెల్యే కి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ సేవాదళం సభ్యులతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలో చేరికలు..



**మేడ్చల్ జిల్లా నవంబర్ 10 మన వార్త ప్రతినిధి అంతోని** : మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సమక్షంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ జేఏసీ తెలంగాణ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సెక్రటరీ ( టి ఆర్ ఎస్ వి స్టూడెంట్ లీడర్ ) పోషబోయిన కుమార్ యాదవ్ తో పాటు 25 మంది యువత మరియు వివిధ బాధ్యతలో ఉన్నవారు ఈరోజు బిజెపిలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, నాగారం మున్సిపల్ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి లు రవీందర్ రెడ్డి, జంగారెడ్డి, మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంటలో 45 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు




**–నాడు బోధించిన గురువులు సన్మానం...**

**–చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు ..**

**జమ్మికుంట, నవంబర్10( మన వార్త ప్రతినిధి )**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో 45 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు. జమ్మికుంట బాలుర సెకండరీ పాఠశాలలో పదోతరగతి చదివిన 1978 -79 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జమ్మికుంటలో కలుసుకొని ఆత్మీయతను పంచుకున్నారు. విద్యాభ్యాసం చేసిన పాఠశాలలో చదువుకున్న నాటి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.నాడు బోధించిన గురువులు సి కొమురయ్య చక్రధర స్వామి ప్రస్తా ఉపాధ్యాయులు ఇన్ సదానందం ఉపాధ్యాయులు సంపత్ శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తర్వాత చిన్ననాటి మిత్రులను కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలతో గడపగా వీరిలో ప్రభుత్వ ఉద్యోగాలు చేసి ఉద్యోగ విరమణ పొందిన వారు ఉండటం విశేషం. ఈ కార్యక్రమంలో 1978 -79 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలి



**–మృతుల కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆర్థిక సహాయం...**

**సిరిసిల్ల, నవంబర్ 10(మన వార్త ప్రతినిధి నాగరాజు )**

సిరిసిల్ల పట్టణం వెంకంపేటకు చెందిన భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న ఘటనతో స్థానికంగా విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పవర్ లూమ్ కార్మికులు బైరి అమర్ – స్రవంతి దంపతుల పార్థివ దేహాలకు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తరఫున అంతిమ సంస్కారాల నిమిత్తం 20000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బైరీ అమర్ కుటుంబ సభ్యులకు అందించారు.పవర్ లూమ్స్ కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని ఈ ఆత్మహత్యలకు ఒకరకంగా ప్రభుత్వమే కారణమని ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ తీవ్ర స్థాయి మనోవేదనతో విమర్శించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు అన్నారం శ్రీనివాస్, గెంట్యల శ్రీనివాస్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిల్ సభ్యులు మ్యాన రవి, గండ్లపల్లి పూర్ణచందర్,దార్ల సందీప్, బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల బాలయ్య , పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి దిడ్డి రాజు,పద్మశాలి సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్శ హనుమాండ్ల కుటుంబాన్ని పరామర్శించిన జాజుల శ్రీనివాస్



**గంభీరావుపేట్ నవంబర్ 10 మనవార్త ప్రతినిధి**

**–ఉద్యమ బిడ్డలను అందించిన వర్స నరసయ్యకు జోహార్..**

**–బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్..**

పోరాటాల గడ్డ అయినటువంటి ఈ భూస్వాములకు పెట్టుబడిదారులకు పేత్తందారులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఒక మహోద్యమైన పోరాటం లో తన బిడ్డల్ని కూడా ఈరోజు అటు విప్లవోద్యమానికి ఇటు సామాజిక ఉద్యమాలకు అందించి, జీవించి ఉన్నంత కాలం తాను సామాజిక సేవలో తన వంతుగా ఈ సమాజ అసమానత లేనటువంటి సామాజిక విలువ స్థితి అయినటువంటి సమ సమాజం కోసం వారు తాపత్రయపడ్డ నర్సయ్య ఎంతోమంది అభిమానులు సొంతం చేసుకున్నాడు. ఈ ప్రాంతంలో మంచికి ప్రతిరూపం నరసయ్య ఒక కవి ఈ దేశంలో జీవిస్తారు, మరణిస్తారు అలాగే ఈరోజు నరసయ్య గారు మరణించిన జీవించే ఉంటాడు. ఎందుకంటే ఇయ్యాల ప్రజల కోసం పని చేసినటువంటి వాళ్ళు సమాజం కోసం సేవ చేసినటువంటి వాళ్ళు ఎప్పుడూ సూర్యచంద్రుడు ఉన్నంతవరకు జీవించే ఉంటారు ఒక సామాజిక స్ఫూర్తి తోటి ఒక సామాజిక విలువలు కోసం పరితపించినటువంటి వారు ఎలా బహుపది మంది మాత్రమే హద్దుగా అక్కడక్కడ కనిపిస్తున్నాడు అందులో నరసయ్య మనకు గుర్తొచ్చేదాంట్లో మొదటి వరుసల వారు ఉంటారు అట్లాంటి నర్సయ్య ఈరోజు భౌతికంగా మా మధ్యన లేకపోవడం చాలా విచారకరం ఈ విధంగా మానవ పరిణామ క్రమం మరణం తప్పదు కాబట్టి ఎవరి ప్రయోజనాల కోసం కాబట్టి వారు జీవించి ఉన్నంతకాలం అట్టడుగు వర్గాల కోసం బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం అర్పిస్తున్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న ఆ భగవంతుడు ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలను అదేవిధంగా ఆత్మస్థైర్యాన్ని ధైర్యాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను


## నిరుపేద యువతి వివాహాల కుటుంబాలను ఆదుకుంటున్న బెంద్రం



**ఇల్లంతకుంట నవంబర్: 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తడకపల్లి పోచయ్య కమల.వారి కూతురు.రమ్య(రేఖ)వివాహానికి పది వేల రూపాయల టేక్ మంచాలను అందజెసిన బి టి ఆర్ ఫౌండేషన్.బెంద్రం తిరుపతిరెడ్డి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతు.ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయాలు చేస్తామన్నారు,అన్ని గ్రామాల లోనీ యువకులు,సేవా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిదులు బొల్లం రాంసాగర్.అంతగిరి అనిల్,అన్నల్ దాసు.క్రాంతి.గజ్జల.శ్రీనివాస్. తడకపెల్లి రాకేష్.ప్రశాంత్ తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం,ప్రణవ్



**హుజురాబాద్,నవంబర్10( మన వార్త ప్రతినిధి )**

హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో మాజీ చెల్పూరు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేరెళ్ల మహేందర్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సిద్ధిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ...



**వేములవాడ, నవంబర్ 10( మన వార్త ప్రతినిధి)** వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ముఖ్య కూడళ్లలో వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై నడుపుతున్న వాహనాలు ప్రతి ఒక్కరు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకోవాలని, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అనుకోని ప్రమాదం ఎదురైతే హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదం నుండి కొంతమేర ఉపశమనం పొందవచ్చు అని అన్నారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.